# బ్రహ్మలిఖితం

బ్రిహ్మజీ! కొన్నాళ్లు పని ఆపలేవూ? సృష్టి వాటిమొహాన ఒకేలైన్ వ్రాయటం విసుగెత్తదూ? అని సోఫాలో సుఖాసీనుడైనాడు హరి కమలనాభుని కొడుకే బ్రిహ్మజీ, యెప్పుడు నుదుటి వ్రాతలు వ్రాస్తూ కనిపిస్తాడు,

వ్రాస్తేనే మంచిది పితాజీ, బసవయ్యని సృష్టించి కావల్సినంత స్వేచ్ఛ నిచ్చావా, వాడు తృప్తిపడ్డాడాలేదు. వాడు నవ్వులుకుంటూ వచ్చినిలబడి.

నాకేమీ పనిలేదా? అని అడిగాడు.

వోయి మానవులతో ఒక రోజు తిండి, వారం రోజులు స్నానం చేయాలి. అని చెప్పిరా, కావల్సినంత నీరు, భూమి ఒక పాలైతే నీరు మూడుపాళ్లు ఇంకా నదులూ, కాలువల్లూ, యేరులూ, సెలయేరులూ ఝురులూ, తటాకాలూ, సరస్సులు, పడియలు వున్నాయి స్వేచ్ఛగా పుష్కలంగా వాడుకోవచ్చు. అని చెప్పితోలాను పితాజీ బసవయ్య వెళ్లివచ్చాడు నిలబడ్డాడు పుల్లాయి వేమవరం వెళ్లాడు వచ్చాడు, అన్నట్టుఖుంది. యేం బసవా! మానవులతో యేమని చెప్పావూ? అనడిగాను, పితాజీ వాడు నవ్వుతూ నవ్వుతూ తలాడిస్తు ఒకరోజు స్నానం, వారం రోజులు తిండీ. అని చెప్పాను అన్నాడు.

అయ్యో! మందమతీ! తిండికై వెంపరలాడాలి, నీకు తెలియదా, తప్పుచేశావే బసవా! మాటతిప్పిచెప్పి వచ్చావే. అని బుర్రిగోక్కున్నా.

బసవయ్య చిన్న బుచ్చుకుని అడిగాడు. తిరకాసు యెక్కడజరిగింది ధాతా!

ఒకరోజుతిండీ, వారంరోజులు స్నానం అని చెప్పి రమ్మంటే, వారంరోజులు తిండి ఒకరోజు స్నానం మీరుచేయాలి అని తిప్పి చెప్పివచ్చావు మందమతీ, అన్నాను పితాజీ వాడు బాధపడి, పొరపాటు జరిగిపోయింది శిక్షవేయి అన్నాడు.

అలా అయితే, బసవా! నువేవారికోసం శ్రమించాలి. కాడిబుజాన వేసుకొనాలి. బరువులూ లాగాలి బండిలాగుతూ పరుగెత్తాలి అప్పుడు మానవులే నీతిండి సంగతిచూస్తారు. అన్నా

అలాగే ధాతా! తప్పుతుందా, అని వెళ్ళిపోయాడు బసవయ్య. అందుకే నేనే వారినుదుటివ్రాత వ్రాసేస్తున్నాను పుర్రెకు వంకులుగా అతుక్కున్నట్టుగా కనిపిస్తుందిఅదే తలరాత,

హరినవ్వుతూ తన ప్రియపుత్రునివంక చూశాడు.

యేదీ కొన్ని వినిపించు విందాము, అన్నాడు.

బ్రహ్మజీ అనుమానిస్తు ఒకపుర్రెకాగితం గుజ్జుతో చేసినది అందుకుని చదివాడు.

ఈమె డబ్బుకాపేర్నం వల్ల నష్టపోతూ, క్లిష్టసమస్యలతో సతమతమౌతూ, కడివెడు పిల్లల్ని కరువుదీరాకంటుంది. ఒక్కరూ అందిరాక, ధనార్జన పరులు కాకపోతే, తానే అపనికి పూనుకుంటుంది, దీర్ఘాయుష్మంతురాలు, పిల్లిపాలకోసం వెతికినట్టు యెవరిల్లు ఆక్రమిద్దాము యెవరిడబ్బు ఖర్చుచేయిద్దాము అని చూస్తు వుంటుంది. పిల్లి కిటికీల్లోంచి చూడగా చూడగా

యేదో ఒకరోజు నహాలు దొరికినట్టు యీమెకూ యిల్లూ డబ్బూ అందుతాయి, అని పక్కగా చూసిన నవ్వాడు బ్రహ్మ మరో పుర్రె బంకమట్టితో చేసింది రెండు భాగాలు అతికించి, కళ్లూ వళ్లూముక్కు చెవులు పెట్టివున్నదందు కున్నాడు.

వీడు సెల్ఫ్ సెంటర్డ్‌మాన్ చెప్పిన అబద్ధం చెప్పినకుండా అనర్గళంగా అసత్యాలు చెవుతూనవ్వుచుండును ఉద్దిగా వితరణ గుణమున్నది. అందుకని మళ్లాడబ్బు చేతిలో అడుచుండును, కాని కానర్హాని పీనాసి నిజాయితీవుంటుంది గనక జనులీతనికి పనులు చెప్పి నెరవేర్చుకుంటారు. అడక్కముందే ప్రతిఫలం యిస్తే సరే ఇవ్వకపోతే నేర్పుగా తనకావాల్సింది లాగుతాడు. మాటలతో గారడీచేయును, మస్కావేయును. తనను గురించి చెప్పేప్పుడు మంచిపదాలు వాడును. నాకుద్రోహబుద్ధిలేదు నా అంతమంచివాడులేడు. అనును చేతికందిలోకుపైనస్త్రీని, నిన్ను చూసి నలుగురూ నవ్వరా? పనివాళ్లమీద పగబట్టావా? మా వాళ్లను పూసుకు తిరగ లేవూ? నీకుయీసున్నది అలానిండా గర్వంగా అనును తనకుచేయాలని వున్నదే చెయును, ఈమాటు బ్రహ్మతలెత్తి చూస్తే హరికళ్లు మూసుకుని జారగిలబడి కనిపించాడు,

మీరు వినటంలేదు పితాజీ ఆపేయనా అన్నాడుకొడుకు.

వింటున్నా కుమారా! కానీ కానీ ఆవిసామాన్యుల తల రాతలు షార్ట్‌హండ్‌లో వ్రాస్తే చాలు.

సరేపితాజీ! ఇది థ్రిల్లర్ ఈస్త్రీ బహుపొగసరి సరసురాలు రూపవతి, కాని ఆమెజీవితం అడివిన గాచిన వెన్నెల అగును, కాకిముక్కుకి దొండపండని తగనివానితో వివాహమగును. కాని

భర్తా సంతూ దక్కరు కాని అప్పటికీ నిరాశ, నిర్లప్తతా చెందక కర్తవ్యం గుర్తుంచుకుని, కష్టపడి చదివి వుద్యోగస్తురాలగును.

అక్కడినించి, వాతావరణము, పరిస్థితులు అనుకూలించక, విధివక్రిభవించి అహం యీసూ అసూయాలొంగ దీస్తా యీమెను చంచలచిత్తఅయి వ్యర్ధురాలగును, యెవరుమంచి చెప్పినా బుర్రిలోకెక్కించు కోదు ఔషధ సేవగాని దైవధ్యానం గానీ చేయదు. పాముపలె జలజరా పాకిపోయే మనస్సుకి స్వేచ్ఛనిస్తుంది యెదుటివారిని నష్టపెడుతూ తానునష్టపోతుంది సజ్జనులను వంచించాలని చూస్తుంది తల్లికే ఆమెబాధలు తెచ్చి పెడుతుంటే, సజ్జనుడామెను గుదిబండ అని గుర్తించటంలో కొత్తేమున్నది పాము కరవకుండా తనను తామ కాపాడుకుంటాడు సజ్జనుడు లొంగివుండుట ఆజీవికి సుతరామూ యిష్టం లేదు విర్రివీగును నొవ్వనాడుచు. చివరికి తప్తహృదయముతో అంటూతలెత్తిచూస్తే హరిగురక పెడుతున్నాడు,

అయినా కొడుకు మరోఅయిదు తల్ల్రవాతలుచదివాడు'

మూర్ఖుడు అత్యాశకుపోయి అంతా కోల్పోతాడు మరొక సమర్థుడు తెలివిగలవాడూ, నిదానస్థుడూ వ్యాపారం పెట్టి, లోతుపాతులు తెలుసుకుంటూ, కొద్దికాలంలోనే కోటీశ్వరుడౌతాడు గుళ్లూ గోపురాలూ హర్మ్యలూ లేవదీస్తాడు, కామాట తప్పటం వల్ల హత్యకుగురౌతాడు.

మరొకజీవి గాయనీమణిఅయి. కీర్తీడబ్బూ ఆర్జిస్తుంది కాని నేర్పులేక లోభడివుండటం పిల్ల పేద్దగా పోయేదేదని తెలుసుకోక, భర్తతోతగాయదా పడుతుంది తానే ప్రపంచంలో

నెగ్గుకు రాలేనని అనుకోదు, భర్తని నేర్పుగా వాడుకుందామని ఆశించదు. శరించి విడిపోతుంది భర్తే పాదాక్రాంతుడుకావాలనే భ్రమకులోనై సురకలవాటు పడుతుంది అనారోగ్యంపాలై మృత్యువునాహ్వానిస్తుంది. ముందు రోజునే భర్తపోయాడని వార్తవస్తుంది వానితోనే సఖ్యంగా వుండలేపోతినే, యీబిడ్డల నెవరుచూస్తారని చింతిస్తూ ప్రాణాలొదులుతుంది,

బ్రహ్మజీ నోరుమూతపడింది.

హరిలేచి తిన్నగా కూచున్నాడు,

అపేశావేంపుత్రా? వారంతాసామాన్యులు కారణజన్ములలిఖితాలు, ప్రయోజకుల తలరాతలూ చదువుతా వనుకున్నానే అదేం వ్రాత అన్నాడు మంచి పూల మొక్కలూ, మంచిఫల వృక్షాలూ పెరుగుతుంటే చుట్టూతా కలుపు మొక్కలూ, గడ్డి గాదం, గరికా పెరుగుతాయి పితాజీ నేలసార వంతమైనదైతే. చుట్టూ యిన్ని పెరిగి నేలసారంపీలుస్తున్నా, పూలమొక్కలూ ఫలవృక్షాలూ పెరిగి పుష్పించిఫలించి మానవసేవ చేస్తాయి, అవితమకోసంతాము పుట్టవు,

రాక్షసులతోనే మీకుబాగా పొద్దుపోతుంది పితాజీ! జీవితం డల్‌గా వుండకుండా, వారే పిచ్చిపనులు చేసి మీచేతికి చిక్కుతారు ఈలోపలకావల్సినంత కథనడుస్తుంది పితాజీ? అన్నాడు ధాత,

హరిలేచాడు నేను పోవాలి నువ్వునీపని చేసుకో మీఅమ్మ వరలక్ష్మి గూడా భేధభావం సృష్టించి నవ్వి వెళ్ళిపోతుంది నేనామె వద్దకుపోతున్నాను పుత్రా అని వెళ్లిపొయాడు హరి,